నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదదివారం 12, నవంబర్ 2023 పేజీలు: 04



# వంశన్న మీ వెంటే మేమున్నా..

## జేజేలు కొడుతున్న నల్లమల ప్రజానీకం..

- గ్రామ గ్రామం నుంచి కాంగ్రెస్ గూటికి చేరికలు
- అధికార ధనం, బలంతో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు చూస్తున్నారు..
- కాంగ్రెస్‌తోనే అభివృద్ధికి బాటలు..
- అచ్చంపేటపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్, నవంబర్ 11:

గత 25 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పట్టు వదలని విక్రమార్కులాగా అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే అంకితమై ఉంటున్న నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున నీరాజనం పలుకుతున్నారు. ఎన్నికల సమీపిస్తున్న కొద్ది నియోజకవర్గంలోని రోజు రోజుకు అన్ని గ్రామాల నుండి బి, బిజెపి పార్టీల నుండి ప్రజలు కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ప్రజల బ్రతుకులు బాగుపడతావ్ అనుకుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ అన్న చందంగా ప్రజల జీవితాలు ఇంకా అగమ్య గోచరంగా మారుతున్నాయని డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశాడు. 24 గంటలు ప్రజల మధ్యనే ఉండి, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ, ఎప్పటికప్పుడు అధికార ప్రభుత్వాలపై ప్రజల సమస్యపై గురించి విరుచుకు పడుతూ, పలు సమస్యలపై ముందుండి పోరాడుతున్న వ్యక్తికి పూర్తిస్థాయిలో మా మద్దతు ఉంటుందని నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో తెలుపుతున్నారు. వంశీకృష్ణ

మిగతా 2లో..

# కొల్లాపూర్‌లో కారు జోరు..

- రోజురోజుకు బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికల పర్వం..
- ప్రత్యర్థులకు అందనంత ఎత్తులో బీఆర్ఎస్ జోరు



2లో..



# గడపగడపకు సంకల్పయాత్ర

- పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఝాన్సీ యశస్విని రెడ్డి

2

# వంశన్న మీ వెంటే మేమున్నా..



(మొదటిపేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉంటూ ఎన్ని కష్ట సుఖాలు వచ్చిన ప్రజల సమస్యను ముఖ్యం అంటూ నియోజకవర్గంలో నలుమూలల అలుపెరగకుండా పర్యటిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రాంతావాసి అయిన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మద్దతుగా మేము ఉంటామంటూ అన్ని గ్రామాల నుండి ప్రతిరోజు వందలాదిగా కాంగ్రెస్ కండువా కప్పుకొని స్వయంగా పార్టీలోకి చేరుతున్నారు. డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణాన్నే మేముంటాం అంటూ నియోజకవర్గ ప్రజలు కదం తొక్కుతున్నారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండమైన మెజార్టీతో గెలవబోతుందని ఆ పార్టీ ముఖ్య నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ నుండి పలువురు ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీకి మరింత బలం చేకూరింది. అధికార ధనం బలంతో ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని చిక్కుడు వంశీకృష్ణ ఆరోపించారు. ఏది ఏమైనప్పటికీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఆదరిస్తూ, అభినందిస్తున్నారని వంశీకృష్ణ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీములను నెరవేరుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మాట ఇచ్చిందంటే అది వెనక అడిగేయాన్ని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్వయంగా కాంగ్రెస్ పార్టీ కడుపులో పెట్టుకొని చూసుకుంటుందన్నారు. ఏదేమైనా అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడడం ఖాయమని ధీమాతో వంశీ ప్రభంజనం వెలుబుచ్చుతున్నారు. అచ్చంపేట గడ్డ, వంశీకృష్ణ అడ్డ అని ముక్తకంఠంతో కాంగ్రెస్ అభిమానులు, యువకులు, కార్యకర్తలు అంటున్నారు. శనివారం అమ్రాబాద్ మండలం డీకే లక్ష్మాపూర్ తండా గ్రామంలో తిరుగుతూ ఇంటింటి



ప్రచారం చేపట్టారు. అదేవిధంగా లక్ష్మాపూర్ తండాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వంశీకృష్ణ వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెళ్లిన వంచు కృష్ణకు ప్రజలు అఖండ నీరాజనం పలుకుతూ పూలమాలతో ఘన స్వాగతం తెలుపుతూ స్వాగతించారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తండావాసులు పాల్గొన్నారు.



## కొల్లాపూర్‌లో కారు
# స్పీడు జోరు

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ నవంబర్ 11:**

కొల్లాపూర్ నియోజకవర్గంలోని కారు స్పీడును పెంచుతూ ఎవరికి అందనంత ఎత్తులో స్పీడును పెంచుతూ ప్రజలకు దగ్గరవుతూ తెలంగాణ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు. శనివారం కొల్లాపూర్ మండలం ఎన్మన్ బెట్ల గ్రామానికి చెందిన చెందిన కొంత మంది ఇతర పార్టీలకు చెందిన నాయకులు స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి  సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువా కప్పి బీరం హర్షవర్ధన్ రెడ్డి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గత నాయకులు ఏళ్లకు ఏళ్లు కొల్లాపూర్ ను పరిపాలించినప్పటికీ అభివృద్ధి చేయకుండా వారి స్వార్థ ప్రయోజనాలే పరమవధిగా పని చేశారని విమర్శించారు. అలాంటి స్వార్థ నాయకులను, దోపిడీదారులను, కబ్జా కోరులను, బ్యాంక్ దొంగలను కొల్లాపూర్ ప్రాంతం నుండి తరిమి కొట్టాలని, మీ ఓటుతో వారికి దిమ్మ తిరిగేలా బుద్ధి చెప్పాలన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుండి కొల్లాపూర్ ప్రాంత అభివృద్దే లక్ష్యంగా పనిచేశామని,చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కళ్ల ముందే ఉన్నాయన్నారు. మరొక్కసారి ఎమ్మె ల్యేగా నన్ను ఆశీర్వదించాలని..కారు గుర్తుకు ఓటు వేసి, ప్రతి ఒక్కరితో ఓటు వేయించాలని ప్రజలను కోరిన బీరం హర్షవర్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గడపగడపకు సంకల్పయాత్ర..





**కొడకండ్ల (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 11:**

మండల కేంద్రం లోని లక్ష్మక్కపల్లి, పెద్దబాయి తండా, బోడోనికుంట తండా, రామన్నగూడెం గ్రామాలలొ గడపగడప సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఇండ్లుతప్ప.ఇప్పుడు ఏమి చేయలేదని. డబుల్ బెడ్ రూములు ఏ ఒక్క గ్రామంలో నిర్మించి ఇవ్వలేదని అవి పునాదులకే పరిమితమైనయితప్ప ఏ ఒక్క నిరుపేదలకు నిర్మించి ఇవ్వలేదని. పాలకుర్తి నియోజకవర్గంలో చెన్నూర్ రిజర్వాయరు నిర్మించి ప్రజలకు సాగునీరు ఇస్తానని ప్రజలను మరోసారి మోసం చేసిన ఘనత ఎర్రబెల్లి దయాకర్ రావుకి దక్కుతుందని.దళిత బంధు పేరిట దళితులను మోసం చేస్తు. బీసీ బందు పెట్టిఆయన అనుచరులకే ఇచ్చుకున్నారు తప్ప పేద ప్రజలకు ఆయన చేసింది ఏమీ లేదు. రాష్ట్రంలో. కెసిఆర్ ప్రతి రంగాన్ని దోచుకోవడమేతప్ప సామాన్య ప్రజలకు చేసింది ఏమి లేదని. దుయ్యబట్టారు..ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసింది కానీ నేటి కేసీఆర్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు గడిచిన ఒక్క రైతుకు పూర్తిగా రుణమాఫీ చేసిన దాఖలు లేవు.కొత్తగా రుణాలు ఇచ్చిన సందర్భం లేదు. సబ్సిడీ కింద ఎరువులు వ్యవసాయ పనిముట్లు డ్రిప్ పైపులు అందించిన ఘనత



కాంగ్రెస్‌కే దక్కుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడగానే సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ కార్డుల స్కీములను అమలు పరుస్తామని మిగిలిన పున రుద్ధరణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగినది.ఈ దగకోరు దయాకర్ రావును పాలకుర్తి ప్రజలు పర్వతగిరికి పంపాలని కోరారు. నియోజ కవర్గంలో భూకబ్జాలకు అరాచకాల కు పాల్పడుతూ కాంగ్రెస్ కార్యకర్త లపై దౌర్జన్యంగా కేసులు పెట్టిస్తూ హింసిస్తున్నారని అన్నారు ఇప్పుడు పాలకుర్తి ప్రజలు. ఓటుతో బుద్ధి చెబుతారని రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ దే నని ఇతవు పలికారు కావున కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటేసి.. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నేను ఎమ్మెల్యే గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతం. నియోజకవర్గ ప్రజలకు.ఖర్చు పెడతానని హామీ ఇస్తున్నాను. ఈ కార్యక్రమాలో పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బిక్షపతి బీసీ సెల్ అధ్యక్షులు వలబోజు రమేష్ కొడకండ్ల టౌన్ సోషల్ మీడియా అధ్యక్షులు మసురం మనోహర్ కొడకండ్ల మాజీ ఉపసర్పంచ్ వనం మోహన్. మండల యూత్ ప్రధాన కార్యదర్శి వంశీ. గ్రామ పార్టీ అధ్యక్షులు జంపాల శీను. గ్రామ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు,కొడకండ్ల మండలం ఇంచార్జ్ ప్రసాద్ రెడ్డి ప్రజాప్రతినిధులు. మాజీ ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళా నాయకులు,యువజన నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వీప్ కార్యక్రమాల ప్రచారాన్ని విభిన్న రీతులలో

# ఆకర్షణీయంగా చేపట్టాలి..



**మహబూబాబాద్,(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 11:** ఓటరు చైతన్యం, అవగాహన కొరకు చేపడుతున్న స్వీప్ ఎన్నికల ప్రచార కార్యక్రమాలు విభిన్న రీతులలో చేపడుతూ, ఓటర్లను ఆకర్షితులను చేయడమే గాక ప్రభావితులను చేసేవిగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. శనివారం ఐ.డి.ఓ.సి. లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం చేపడుతున్న స్వీప్ ప్రచార కార్యక్రమాలని విభిన్న తరహాలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో చేపట్టేందుకు స్వీప్ నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఎన్నికల స్వీప్ ప్రచార కార్యక్రమాలను ప్రణాళికా బద్ధంగా రూపొందించాలన్నారు. ఓటర్ నమోదు ఎక్కడైతే తక్కువగా నమోదైన పోలింగ్ కేంద్రాల పరిధిలో తప్పనిసరిగా స్వీప్ ప్రచార కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పట్టణంలోని ప్రధాన జనసమూహం ప్రాంతాల్లో ర్యాలీ చేపట్టాలని, డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ విగ్రహం వద్ద, ఫ్లెక్సీ లతో, కటౌట్ లతో తెలంగాణ సాంస్కృతిక సారధులతో కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కొవ్వొత్తుల తో దీపాలు వెలిగించి సాయంత్రం వేళల్లో పట్టణంలో భారీగా ప్రదర్శన చేపట్టాలన్నారు. అలాగే రంగోలి కార్యక్రమం నిర్వహించాలన్నారు. బైక్, సైకిల్ ర్యాలీలు, కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వం ఆట,పాటల పోటీలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని ప్రజలందరికీ తెలిసిన ప్రముఖులతో ఓటు హక్కు వినియోగించుకోవడంపై ఆవశ్యకత ను తెలిపేలా వీడియో క్లిప్ తీపించి యాడ్ గా రూపొందించి ప్రచారానికి వినియోగించుకోవాలన్నారు. అలాగే వివిధ పనులు నిర్వహించే కూరగాయల విక్రయదారులతో, రైల్వే కూలీలతో, ఆటో, ఆర్టీసీ, ప్రయివేటు వాహనాల డ్రైవర్లు తో రైల్వే కూలీలతో యాడ్ రూపొందించి వారితో ఓటుహక్కు వినియోగించుకోవాలని చెప్పించాలన్నారు.వాకర్స్, క్రీడాకారులు, పలు స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులతో ర్యాలీలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్వయం సహాయక



సంఘాల మహిళలతో, ఆశా కార్యకర్తలతో, యువత పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమీక్ష లో డి.ఆర్.డి.ఓ.సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, తహశీల్దార్ లు నరేష్,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

---

## శైవ క్షేత్రాలకు

# ప్రత్యేక బస్సులు..

◆ దర్శనంతో సహా ప్యాకేజీలు..!!




**హనుమకొండ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 11** పవిత్ర కార్తీక మాసం వేళ టీఎస్ఆర్టీసీ కీలక ప్రకటన చేసింది. ఈ మాసంలో భక్తుల కోసం శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. వేములవాడ, కాళేశ్వరం, రామప్పగుడి, వెయ్యి స్తంభాల గుడి, పాలకుర్తి తదితర శివాలయాలకు బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ప్రతి ఆదివారం, కార్తిక పౌర్ణమి ముందురోజు మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నుంచి బయలు దేరుతాయని చెప్పారు. మళ్లీ దర్శనం అనంతరం సోమవారం రాత్రికి రాజధానికి చేరుకుంటాయని తెలిపారు.తెలంగాణలోని వేములవాడ, రామప్ప, వేయి స్తంభాల గుడి, పాలకుర్తి తదితర దక్కన్ పంచశైవ క్షేత్రాలకు బస్సులు నడుపుతోంది. ప్రతి ఆదివారం, కార్తీక పౌర్ణమి ముందురోజు మధ్యాహ్నం 2 గంటలకు ఈ ప్రత్యేక హైదరాబాద్ నుంచి బయలుదేరి సోమవారం రాత్రి తిరిగి నగరానికి చేరుకుంటాయి. రాజధాని బస్సుకు టికెట్ రూ. 2,400, సూపర్ లగ్జరీకి రూ. 1900, ఎక్స్‌ప్రెస్‌కు రూ. 1500గా నిర్ణయించారు. దర్శనం టికెట్లు అదనంగా ఉంటాయని అధికారులు స్పష్టం చేసారు. తెలంగాణలోని వేములవాడ, రామప్ప, వేయి స్తంభాల గుడి, పాలకుర్తి తదితర దక్కన్ పంచశైవ క్షేత్రాలకు బస్సులు నడుపుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటలోని పంచారామ క్షేత్రాలకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసింది. ప్రతి ఆదివారంతోపాటు పౌర్ణమి ముందు రోజు సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సులు బయలుదేరుతాయి. మంగళవారం మధ్యాహ్నం తిరిగి హైదరాబాద్ చేరుకుంటాయి.

---

## ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శిబిరం విజయవంతం

**అమ్రాబాద్( నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 11:** మండలంలోని చింతలోనిపల్లి గ్రామంలో శనివారం ప్రభుత్వ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించినట్టు మన్ననూర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య అధికారి పానుగంటి జాన్సన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క వైద్య శిబిరంలో 102 మందిని పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు. 59 మంది మహిళలు 43 మంది పురుషులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది గోవింద్, గోవర్ధన్, ప్రసన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.



---

## కాంగ్రెస్ అభ్యర్థిని యశస్వినిరెడ్డి

# గెలుపునకు కృషిచేస్తాం..



◆ పెదగాని కళావతి సోమయ్య

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 11:** పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిని గెలిపించేంతవరకు విశ్రమించబోమని తొర్రూరు మాజీ సర్పంచ్ లు పెదగాని సోమయ్య, పెదగాని కళావతి దంపతులు స్పష్టం చేశారు. తాజాగా బీజేపీ కి సోమయ్య దంపతులు రాజీనామా చేసి పాలకుర్తిలో జరిగిన కాంగ్రెస్ సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన సోమయ్య దంపతులను కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డిలు కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెదగాని సోమయ్య మాట్లాడుతూ తనకు రాజకీయంగా జన్మనిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 1995లో కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ గా ఎన్నికైనట్లు తెలిపారు. 2006 లో తన సతీమణి పెదగాని కళావతిని సర్పంచ్ గా గెలిపించుకోవడం జరిగిందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో పేద ప్రజలకు సేవలు చేసేందుకు వచ్చిన ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డి లకు అండగా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. సేవలు చేసేవారు పాలకుర్తికి రావడం అదృష్టంగా ఉందన్నారు.గత 30 ఏళ్లుగా ఎలాంటి స్వార్థం లేకుండా సేవలు చేస్తున్నారన్నారు. పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

---

# నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 11:**

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సిద్ధార్థ హై స్కూల్ చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు.శనివారం పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో పాఠశాల క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సోమేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థి నాయకులుగా ఎన్నికైనవారు తోటి విద్యార్థులకు రోల్‌మోడల్‌గా నిలువాలని సూచించారు. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని, సమస్యలపై స్పందిస్తూ ముందుకు సాగాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని...దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. నవసమాజ నిర్మాణంలో విద్యార్థులదే కీలకపాత్ర అని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో టపాకాయలు కాల్చి ముందస్తు దీపావళి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

